## విశిష్ట సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలతో సత్కారం

- ఐటిడిఏ పిఓ రాహుల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేత

5



కెరటం
( సామాన్యుడి ఆయుధం )
న్యూస్
సోమవారం 27 జనవరి 2025
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ప్రజా సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా సేవలు







- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జిల్లా ప్రజల సంక్షేమం, అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొని పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో మిగతా 2లో..

## మనది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం...

- టీజీఓ డైరీ ఆవిష్కరణలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- టీజీఓ భవనం శాశ్వతంగా ఇవ్వాలనీ, రాజీవ్ స్వగృహ సముదాయం ఉద్యోగులకు కేటాయించాలని టీజీఓ నేతల వినతి
- సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం

2





## రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయం..

- గణతంత్ర వేడుకల్లో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ..
- జిల్లా కాంగ్రెస్ భవనంలో మన గణతంత్ర వేడుకలు

3

## తెలంగాణ భవన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం



3

## కాంగ్రెస్‌లోకి చేరికలు...

●పార్టీలోకి స్వాగతించిన డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో 28 వ డివిజన్‌లోని బీఆర్ఎస్ పార్టీ నుండి భారీ చేరికలు జరిగాయి. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో 28 వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మీ వెంకన్న, అంకాల వీరభద్రం మరియు పోతుల నరసింహారావుల ఆధ్వర్యంలో 28వ డివిజన్ లోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, పుచ్చకాయల వీరభద్రం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్ లతో కలిసి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గంలో మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు చేయుచున్న అభివృద్ధికి, మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టే పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు పాషా, కాసనబోయిన సతీష్,కాసనబోయిన వెంకన్న, చెరుకుమల్లి నరసింహరావు,చెరుకుమల్లి అంజిబాబు, అఫ్జల్, వీర్ల రమన, నిమ్మల రామారావు, వేంకటేశ్వర్లు, పొట్లపల్లి ప్రసాద్, సుంకేసుల వేంకటేశ్వర్లు, సుంకేసుల వెంకటరమణ, దయ్యాల సతీష్, నిమ్మనగొట్టి కనకయ్య, కాసనబోయిన ప్రసాద్, చెరుకుమల్లి సాయి, వెంపటి నాని, చెరుకుమల్లి అఖిల్, వడ్లమూడి రాజేష్, బొడ్డు పండు, పాల్ సన్, మాదాసి పవన్, నాగేశ్వరరావు, గూడపాటి సందీప్, కొండపల్లి రాము, సుంకేసుల రామకృష్ణ, జంగిలి వీరన్న , మేకల కోటేశ్వరరావు తదితర నాయకులు చేరినారు.

## కాసాని మృతి పట్ల-మాజీ ఎంపీ నామ సంతాపం



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాత నగర్ వాస్తవ్యులు సీపీఎం సీనియర్ నేత కాసాని అయిలయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. అయిలయ్య నిబద్ధత గల కమ్యూనిస్టు నేత అని, సుదీర్ఘ కాలం పాటు ప్రజా సమస్యల పైన పోరాడారని, వారి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. అయిలయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రజా సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా సేవలు

(మొదటిపేజీ తరువాయి..)

చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైనకార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమలవుతుందని, ఎవరూ ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. గత సెప్టెంబర్ నెల మొదటి వారంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత భారీ వరదలు వచ్చాయని, ఆ క్లిష్టమైన పరిస్థితులలో వరద సహాయక చర్యలను సమర్థవంతంగా, చిత్తశుద్ధితో నిర్వహించి, ఖమ్మం పట్టణాన్ని యధావిధిగా పున:రుద్ధరించడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి, అధికారులకు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థలకు, సహకరించిన



జిల్లా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మంలాంటి మంచి జిల్లాలో కలెక్టర్‌గా పని చేయడానికి అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్, అదనపు డిసిపిపు నరేష్ కుమార్, ప్రసాద్ రావు, ట్రైనీ ఎస్పీ , డి.ఆర్.ఓ. ఎం. రాజేశ్వరి, ఏసిపిలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మనది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం...

- టీజీఓ డైరీ ఆవిష్కరణలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- టీజీఓ భవనం శాశ్వతంగా ఇవ్వాలనీ, రాజీవ్ స్వగృహ సముదాయం ఉద్యోగులకు కేటాయించాలని టీజీఓ నేతల వినతి
- సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అనీ, ఉద్యోగుల సమస్యల సాధనకు వారి హక్కుల ను సాధించుకునేలా సానుకూల పద్ధతిలో ముందుకు వెళుతుందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా శాఖ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. టీజీఓ ఖమ్మం జిల్లా డైరీ 2025 వారి చే ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంకి గెజిటెడ్ అధికారుల సంక్షేమం కోసం రిప్రజెంటేషన్



ఇవ్వడం జరిగింది. వీడివోస్ కాలనీలో ప్రస్తుతం ఉన్న టీజీవో భవనము ను పర్మనెంట్ గా ఇవ్వవలసిందిగా కొరుచూ గెజిటెడ్ ఉద్యోగుల సంక్షేమం కొరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసుకొనుటకు నిధులు కేటాయించమని అభ్యర్థించడం జరిగింది. తెలంగాణ గెజిటెడ్ అధికారుల హౌస్ బిల్డింగ్ సొసైటీ ద్వారా రాజీవ్ స్వగృహ అపార్ట్మెంట్స్ ని గెజిటెడ్ అధికారులకు గవర్నమెంట్ నామినల్ రేటు ప్రకారంగా ఇవ్వవలసిందిగా కోరనైనది. పై రెండు అంశాల పైన డిప్యూటీ సీఎం సానుకూ లంగా స్పందిస్తూ.. రాజీవ్ స్వగృహ అపార్ట్మెంట్స్ విషయంలో మేము అడుగుతున్న రేట్ల విషయంలో వారు సలహా ఇస్తూ వాటిని ఏ విధంగా గెజిటెడ్అధికారులు కు ఇస్తే అనుకూలంగా ఉంటదో రిప్రజెంటేషన్ ఇవ్వవలసిం దిగా సూచించారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు శ్రీమతి గుంటుపల్లి ఉషశ్రీ కార్యదర్శి పి సుధా రాణి గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాబూ రత్నాకర్ పబ్లిసిటీ సెక్రటరీ అరుణకుమారి సంయుక్త కార్యదర్శి డాక్టర్ బానోత్ రాంబాబు డాక్టర్ బెజవాడ సైదులు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి జహీరుద్దీన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యదర్శి తమ్మిశెట్టి శ్రీనివాస్ సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయం..

- **గణతంత్ర వేడుకల్లో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ..**
- **జిల్లా కాంగ్రెస్ భవనంలో మన గణతంత్ర వేడుకలు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రపంచంలోనే అతిపెద్ద విలువైన మానవ హక్కులను సంరక్షించే రాజ్యాంగం గా ఖ్యాతి గడించిన భారత రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వాళ్ళ దుర్గ ప్రసాద్ స్పష్టం చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ రెడ్డి భవన్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్



కమిటీ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు జావేద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణలు మరియు శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్మాట్లాడుతూ... 76వ గణతంత్మహనీయుల చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రూపొందించారన్నారు. భారత రాజ్యాంగం దేశంలోని సకల సమస్యలకు పరిష్కారం చూపుతుందని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేస్తే దేశంలో సమానత్వం, సౌభ్రాతృత్వం వెల్లి విరుస్తుందని వివరించారు. సమాజం మీద ఆధిపత్యం చేయాలనుకునే కుట్రదారులు భారత రాజ్యాంగాన్ని అమలు చేయకుండా బలహీన పరిచే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని అమలు చేసి దేశంలోని ప్రజలందరికీ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం కాంగ్రెస్ పార్టీ కల్పించిందన్నారు..లౌకిక వాదులు, దేశభక్తులు మనువాద కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామిక వాదులు,సమతా వాదులు భారత రాజ్యాంగాన్ని రక్షించుకుని దేశాన్ని సమానత్వంలో ముందుకు తీసుకుపోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. అనంతరం నగరంలోని పలు డివిజన్ లలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## 'పద్మ' పురస్కార గ్రహీతలకు మాజీ ఎంపీ నామ శుభాకాంక్షలు

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**





రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో సేవలు అందించి దేశంలో పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు చలన చిత్ర రంగంలో తనదైన ముద్ర వేసిన సినీ నటుడు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా లక్షలాది మంది పేద వారికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కి పద్మభూషణ్ , వైద్య రంగంలో విశేష సేవలు అందిస్తున్న AIG హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, డా.నాగేశ్వర్‌రెడ్డికు పద్మ విభూషణ్ తో పాటుగా దళితాభ్యుదయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నేత, ప్రజా సేవలో నిత్యం ఉండే నాయకుడు, ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు, మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ పురస్కారం అలానే తెలుగు రాష్ట్రాల్లో పలువురుకి పద్మ అవార్డ్స్ గ్రహీతలకు ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేస్తూ అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షులు తెలిపారు.

# టీజీఓ భవనంలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

- **ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు**
- **జాతీయ జెండాను ఎగురవేసిన టీజీఓ అధ్యక్షులు కస్తాల**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా భవనంలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను టీజీవో భవనంలో ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనా రాయణ జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, టీజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ...



తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంక్షేమం కోసం టీజీవో అలుపెరగని కృషి చేస్తుందన్నారు. గణతంత్ర దినోత్సవము సాక్షిగా ఉద్యోగుల హక్కుల కోసం రాజ్యాంగం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుందామని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ప్రభుత్వ ఉద్యోగుల కు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఓ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్, ట్రెజరర్



కొండపల్లి శేష ప్రసాద్,రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రమేష్ బాబు, ఉమెన్ కార్యదర్శి సుధారాణి, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ హరీష్, సంయుక్త కార్యదర్శి జెల్లె పుష్పరాజ్, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎండీ జహీరుద్దీన్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యదర్శి తమ్మిశెట్టి శ్రీనివాస్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మోదుగు వెంకటేశ్వర్లు, కృష్ణవేణి, బాలాజీ పాల్గొన్నారు.

## డిప్యూటీ సీ.ఎంను కలసిన ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవ సంఘం

- **ప్రమాణస్వీకారానికి ఆహ్వానించిన నగర అధ్యక్షులు యలమందల జగదీష్**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఇటీవల కాలంలో జరిగిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నికైన నగర అధ్యక్షులు యలమందల జగదీష్ , ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు లు రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను క్యాంపు కార్యాలయంలో శాలువా తో సత్కరించారు. ఫిబ్రవరి మొదటి వారంలో జరిగే నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నాయి బ్రాహ్మణసేవ సంఘం అందరు. కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకరానికి బట్టీ తో పాటు మిగతా ఇద్దరు మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, , రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీ కలిసి ఆహ్వానించనున్నట్లు తెలిపారు. బట్టిని కలిసిన వారిలో ఖమ్మం నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భారత గణతంత్ర 76వ దినోత్సవ వేడుకలు ఆదివారం ఖమ్మంలోని తెలంగాణ భవన్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజానీకానికి, జిల్లా ప్రజలకు మరింత పార్టీ నాయకులకు కార్యకర్తలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, ఖమ్మం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, ఖమ్మం రూలర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, రఘునాథపాలెం మండల పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేటర్లు మక్బుల్, తోట రామారావు, శీలం శెట్టి రమాదేవి వీరభద్రం, దాదే అమృత, రుద్ర గాని శ్రీదేవి, మాటేటి నాగేశ్వరావు, బుర్రి వెంక ట్, విజయలక్ష్మి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, జిల్లా నాయకులు ఉప్పల వెంకటరమ ణ, తాళ్లూరి జీవన్ కుమార్, ఇంటూరి శేఖర్, మహిళా నాయకురాలు కొల్లు పద్మ, ఎస్సీ నాయకులు హెచ్చు ప్రసాద్, బీసీ నాయకులు కాట్రాల శ్రీరాములు, తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్, కోడిరెక్క ఉమ శంకర్, గుండ్లపల్లి శేషు, బుర్హాన్, ఆసిఫ్, ఈదుల రాజేష్, జూని అశోక్ సింగ్, గౌట్టెముక్కల శ్రీను, బొడ్డు గ్లోరీ, కీర్తి, వీరబాబు, నెమలికొండ వంశీ, యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ, పార్టీ నాయకులు ముత్యాల వెంకటప్పారావు, సామినేని హరిప్రసాద్, బంక మల్లయ్య, ఇంటూరి శేఖర్, సద్దాం షేక్, షారుఖ్, అఫ్రోజ్, నరేష్, వెంకట్, నారపోగు వెంకటేష్, మరియు తదితరులు ఉన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

- పథకాల కొనసాగింపు నిరంతర ప్రక్రియ
- మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తంబూరు దయాకర్ రెడ్డి



**పాలేరు, కెరటం న్యూస్ ప్రతినిధి**

పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ , తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని నేలకొండపల్లి మండలంలో కొంగర గ్రామాన్ని , ఖమ్మం రూరల్ లో ఆరెంపుల గ్రామాన్ని, తిరుమలాయపాలెంలో ఏలువారి గూడెం గ్రామాన్ని, కూసుమంచిలో ధర్మ తండా గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేశారని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. నేలకొండపల్లి , ఖమ్మం రూరల్ మండలాల్లో నాలుగు పథకాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందని ఆయన చెప్పారు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ భరోసా పథకాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించుకుంటున్నామని పేర్కొన్నారు. లిస్టులో పేరు రాలేదని అభద్రతకు గురి కావద్దని మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

## పరిశ పుల్లయ్యకు ప్రశంసా పత్రం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు, రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు పరిశ పుల్లయ్య గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. -పరిశ పుల్లయ్య గడిచిన మూడేళ్లుగా ట్రస్టు పేరుతో విభిన్న రంగాల్లో సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా ఆర్థికంగా -వెనకబడి ఉన్నత విద్యను అభ్యసించలేని విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడంతో పాటు విద్యారంగ అభివృద్ధి లో భాగంగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారు. పరిశ పుల్లయ్యకు -రిపబ్లిక్ డే సందర్భంగా ప్రశంసా పత్రం లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అర్వపిణి రాజేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి ఎంవి నర్సింగరావు, టి. -పురుషోత్తం, జిల్లా కార్యదర్శి రాయల రవికుమార్, కనపర్తి వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, శరత్బాబు, భాస్కరాచారి, పెదమాళ్ల సత్యనారా యణ, జర్నలిస్టులు ఏనుగు వెంకటేశ్వరరావు, తాళ్లూరి మురళీకృష్ణ, ప్రసాద్, ట్రస్టీలు 'స్వరాజ్యలక్ష్మి, లక్ష్మి రాజ్యం తదితరులు ఉన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన గుద్దేటి రమేష్ బాబు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని అట్టహాసంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజే టిజెఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి మాట్లాడుతూ .... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం నేడు దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యత బద్ధంగా అమలు జరుగుతుందని, అటువంటి మహనీయులు మరెందరు వారు చేసిన



త్యాగాల ఫలితంగా మనం స్వేచ్ఛ జీవులుగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ రావు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ , సీనియర్ జర్నలిస్ట్ రామ్ శెట్టి విజేత,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, నరేంద్ర, వెంకటకృష్ణ, అంతోటి శ్రీనివాస్, సంతోష్, హుస్సేన్, పులి శ్రీను, పానకాలరావు, వినోద్, ఈశ్వరి,ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, మందుల వెంకటేశ్వర్లు, రోజా, మోదుగు శ్రీధర్, తిరుపతిరావు, వెంకటరెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా ఉద్యోగులు కలిసి కట్టుగా పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం సాధించుకున్న తర్వాత దేశం రాజ్యాంగాన్ని రచించుకొని 26 జనవరి 1950 అమలులోకి తెచ్చుకొని ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా రూపుదిద్దుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కన్నుల పండువగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో నిర్వహించిన వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ కృష్ణ సుమంత్ దోగిపర్తి, ఫిజిషియన్ అండ్ డయాబెటాలజిస్ట్ స్తంభాద్రి హాస్పిటల్స్ నుండి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ముఖ్యఅతిథి విశిష్ట అతిథుల చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరిగింది. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.ముఖ్య అతిథి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థిని విద్యార్థులు తమ తమ రంగాలలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మరియు గణతంత్ర దినోత్సవ వేడుకల వేదిక మీదుగా విద్యార్థిని విద్యార్థులు దేశభక్తి ఇతర పోరులుగా ఎదిగి దేశ రక్షణలో పాలు పంచుకో వాలని ఆకాంక్షించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గణతంత్ర దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ త్రివేణి విద్యాసంస్థలు విద్యార్థుల దేశభక్తి గీతా ఎదుగుదలకు ఎల్లప్పుడూ కంకణ ధారణ చేసి వారి అభివృద్ధి కోసం కృషి చేస్తాయని వివరించారు. అనంతరం



పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడు తూ 76 సంవత్సరాల గణతంత్ర భారతదేశం ఎన్నో మైలురాళ్లను చేరుకొని అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అలాగే భారతదేశం ప్రపంచంలోనే అగరగామి ఆర్థిక సామాజిక రక్షణ వ్యవస్థలుగా రూపొందాలని ఆకాంక్షిం చారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు విద్యార్థులు గానం చేసిన పాటలు అందర్నీ ఆకట్టుకున్నాయి. పాఠశాలలోని ఎన్ సీసీ విద్యార్థులు నిర్వహించిన పిరమిడ్ షో విద్యార్థుల టీం వర్క్ క్రమశిక్షణ లను ప్రతిబింబించే విధంగా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశిష్ట సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులలకు ప్రశంసా పత్రాలతో సత్కారం

- **ఐటిడిఏ పిఓ రాహుల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేత**

**దుమ్ముగూడెం కెరటం న్యూస్ ప్రతినిధి**

భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న పలువురు అధికారుల ఉద్యోగుల 2024 సంవత్సరానికి గాను అందించిన విశిష్ట సేవలను గుర్తించి భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలోజరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రశంసా పత్రాల తో సత్కరించారు. విద్యావిభాగంలో విద్యాభివృద్ధి కి కృషి చేసిన ఆర్లగూడెం ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే సోమశేఖర్ ని, అదే పాఠశాలకు చెందిన హిందీ పండితు టీ ప్రేమ్ కుమార్‌కి,మంగుబాయి బాడవ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ హైస్కూల్‌కు చెందిన బయో సైన్స్ ఉపాధ్యాయులు బి రవి కి, కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ హైస్కూల్ కు చెందిన ఎస్ఏ



ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు కె నాగేశ్వరరావు కి చిన్న ఆర్లగూడెం జిపిఎస్ పాఠశాల ఎల్‌ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు పి కన్నయ్యకి పి నారాయణరావుపేట జిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు వర్షా లక్ష్మి కి రేగు బల్లి( లక్ష్మీ నగరం) ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ హై స్కూల్ జూనియర్ అసిస్టెంట్ కె రాణి లకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ రాహుల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలనుకున్నారు. వైద్య విభాగంలో 2024 సంవత్సరానికి గాను ఏజెన్సీ ప్రాంత గ్రామాలలో విశిష్ట వైద్య సేవలు అందించిన దుమ్ముగూడెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పుల్లారెడ్డికి , గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించిన పనశాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి చెందిన రెండవ ఏఎన్ఎం పోడియం నరసమ్మకి, పనుసాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్ట్‌గా ఉత్తమ సేవలు అందించినందుకుగాను ఎం కృపారానికి లకు భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రశంసా పత్రాలు అందించారు. వీరితోపాటు దుమ్ముగూడెం మండలం నరసాపురం అసిస్టెంట్ లైన్ ఇన్స్పెక్టర్ పి రామచంద్ర రావు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. తమ తమ ఉద్యోగ బాధ్యతలలో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సేవా భావంతో విశిష్ట ఉత్తమ సేవలు అందించి ప్రశంస పత్రాలు పొందిన వీరికి ఆయా శాఖల అధికారులు సహ ఉద్యోగులు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

# లయన్స్ క్లబ్ భవన్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

- **జాతీయ పతాకాన్ని అవిష్కరించిన డా.బీ ఎస్ రావు**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

రిపబ్లిక్ డే సందర్భముగా లయన్స్ భవన్‌లో ప్రెసిడెంట్ డా. బొల్లికొండ శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. తదుపరి రామకృష్ణ విద్యాలయం లో విద్యార్థులకు 20డెస్క్ టాప్ బెంచ్చేస్, రూ.80 వేల విలువగలవి ఖమ్మం లయన్స్ క్లబ్ ద్వారా ఇవ్వడం జరిగినది. కార్యక్రమంలో అధ్యక్షులు డా. బొల్లికొండ శ్రీనివాసరావు,. గెల్లా శ్రీరామ్, గోవిందరావు, పీడీజీ లయన్ డా. రాఘవరెడ్డి, (ఎక్ ఎన్) డా. జీవ, ఆర్ సీ లయన్ డీపీసీ రావ్,లయన్ మల్లికార్జునరావు, (ఎల్ ఎన్) విశ్వేశరావు, (ఎల్ ఎన్) వేములపల్లి వెంకటేశ్వరావు, (ఎల్ ఎన్) గోవర్ధన్, (ఎక్ ఎన్) వెంకయ్య,(ఎల్ ఎన్) అవొపా కృష్ణమూర్తి, (ఎల్ ఎన్) నాగుబండి కృష్ణమూర్తి, (ఎల్ ఎన్) సుబ్బారావు, (ఎల్ ఎన్) నోవెల్ నమోద్, (ఎల్ ఎన్) జయప్రకాశ్, (ఎల్ ఎన్) పెనుగొండ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్. సంతోష్ కృష్ణ, టీచర్స్, స్టాఫ్, పాలుగోన్నారు.

# భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి

- **గణతంత్ర వేడుకల్లో అభినవ్ హై స్కూల్ కరస్పాండెంట్ పారుపల్లి వెంకటరమణ**
- **అభినవ్ హైస్కూల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు**
- **ఖమ్మంలో 200 మీటర్ల భారీ జాతీయ జెండాతో ర్యాలీ**

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

భారత రాజ్యాంగం పట్ల ప్రతి విద్యార్థికి సమగ్రమైన అవగాహన కలిగి ఉండాల్సిన ఆవశ్యకత ఉందని ప్రపంచంలోనే అత్యున్నతమైన టువంటి విలువలు కలిగిన భారత రాజ్యాంగం భారతదేశంలోని ప్రజలకు వారి హక్కులకు శ్రీరా మరక్ష అని ఖమ్మం త్రీ టౌన్‌లోని పంపింగ్ వెల్ రోడ్‌లో గల



అభినవ్ హై స్కూల్ కరస్పాండెంట్ పారుపల్లి వెంకటరమణ, డైరెక్టర్ అరుణకుమారి అన్నారు. ఆదివారం అభినవ్ హైస్కూల్లో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన వెంకటరమణ అనంతరం మాట్లాడుతూ... భారత రాజ్యాంగం విలువలు గురించి వివరించారు. ఈ సందర్భంగా 200 మీటర్ల భారీ జాతీయ పతాకాన్ని అభినవ్ హైస్కూల్ నుండి గాంధీ చౌక్ లోని



మహాత్మా గాంధీ విగ్రహం వరకు ప్రదర్శనగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రాజీవ్ గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, తదితర ప్రముఖుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామం, భారత రాజ్యాంగం స్వాతంత్ర సమరయోధుల పట్ల గౌరవాన్ని పెంపొందించే విధంగా ఇలాంటి ప్రదర్శనలు, ర్యాలీలు చేయడం అవసరం అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

- **ఒబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డెబోయిన**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ప్రపంచంలో అత్యున్నత విలువలతో కూడిన భారత రాజ్యాంగాన్ని సంరక్షించడంలోనూ, కాపాడుకోవడంలోనూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటుందనీ, యావత్ దేశంలోని ప్రజల హక్కులను పరిరక్షించే రాజ్యాంగ సంరక్షణ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డే బోయిన నరసింహారావు స్పష్టం చేశారు. ఖమ్మం 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు సారధ్యంలో 76వ గణతంత్రవ దినోత్సవ వేడుకలు డివిజన్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న ఆనాడు ప్రధాని నెహ్రూ తర్వాత ఇందిరా గాంధీ తర్వాత రాజీవ్ గాంధీ చేసినటువంటి అభివృద్ధి పలాలే ఈరోజుకి కొనసాగుతున్నాయి, ఇప్పుడున్న పాలకులు బడుగు బలహీన వర్గాలని పట్టించుకునే స్థితిలో లేవు, స్వాతంత్ర ఫలాలు దేశంలోని ప్రతి పౌరునికి అందినప్పుడే దానికి సార్ధకత చేకూరుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగిశెట్టి రాధాకృష్ణ, నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు శ్రీనివాస్, రాకుండే కృష్ణ, గుజ్జేరు రవి, చల్లా మోహన్ రావు, డివిజన్ పెద్దలు మహంకాళి చంద్రశేఖర్, ఎలగందుల శ్రీనివాస్, బండారు నాగేశ్వరరావు, ఎలగందుల రామారావు, రాము, శ్రీనివాస్ , ఎస్ కే సైదాబీ, లతీఫ్ బి, చుంచు మంగమ్మా, గార్ల మునెమ్మ, బ్యూలా, ఉమా, రమ్య, గార్ల వెంకన్న, బొడ్డు మధు, పంది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తే పాలకులకు పతనం తప్పదు కొండపర్తి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రైతులను మోసం చేయటానికి ప్రయత్నం చేస్తే కేంద్ర రాష్ట్ర పాలకులకు పతనం తప్పదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ అన్నారు రాత్రి జాములనాయక అధ్యక్షులు జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పంగిడి గ్రామ శాఖ మహాసభలో వారు పాల్గొని ప్రసంగించారు.

ఇప్పటికైనా పోడురైతులకు పట్టాలిచ్చి ఫారెస్ట్ అధికారుల దాడుల నుంచి పోడు రైతులు కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి వారి విజ్ఞప్తి చేశారు రెండు లక్షల పైన బకాయిల చెల్లించిన రైతులకు పంట రుణమాఫీ ఇవ్వాలని వారు ప్రభుత్వానికి కోరారు రుణమాఫీ చట్టం ఏర్పాటుచేసి రైతులకు రుణ విముక్తి కల్పించాలి ఈ మహాసభలో మండల రైతు సంఘం అధ్యక్షులు బానోతు రవి మండల కార్యదర్శి భాగం ప్రసాద్ సిపిఐ మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు సహాయ కార్యదర్శి జి లచ్చిరాం ఉప సర్పంచ్ అజ్మీర లక్ష్మణ్ జి శ్రీను తదితరులు పాల్గొన్నారు మహాసభ ముందుగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జెండాను జామల నాయక్ ఆస్కరించారు రైతు సంఘం నూతన కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు.

# ప్రజా పాలన పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకట్రావు

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజా పాలన పేరుతో 6 గ్యారంటీలను తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందించనుండగా అందులో భాగంగా దుమ్ముగూడెం మండలం పెద్ద కమలాపురం గ్రామంలో ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు పలు పథకాలకు గుర్తించి ఎంపిక చేసిన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు పట్టాలు రైతు భరోసా పథకాల ప్రారంభో కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు



అర్హులైన పేదలందరకు ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతుందని ప్రజలు ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం అశోక్ కుమార్ భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మండ ల పంచాయతీ అధికారి రామకృష్ణారావు, మండల వ్యవసాయాధికారి నవీన్ కుమార్ ఏపీవో సుక న్య కాంగ్రెసు నాయకులు అన్నెం సత్యనారాయణ మూర్తి (సత్యాలు) భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకట రమణారెడ్డి సీనియర్ కాంగ్రెసు లంకా అబ్బులు మట్ట శివాజీ రంజిత్ కొండపల్లి నరేందర్ అల్లాడి వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు.

## ఉచితంగా వెయింగ్ మిషన్లు అందజేత



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సూచనల మేరకు 59వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు చల్లా కృష్ణ ఆధ్వర్యంలో అతని టీం సభ్యులు అంగన్ వాడీ కేంద్రాలకు వెయింగ్ మిషన్లు ఉచితంగా అందించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆ డివిజన్‌లోని నాలుగు అంగన్ వాడీ కేంద్రాలకు ఈ మిషన్లను పంపిణీ చేశారు. అంగన్ వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు దయాకర్ రెడ్డికి వెయింగ్ మిషన్లు కావాలని విజ్ఞప్తి చేయడంతో ఆయన సూచనల మేరకు వీటిని అందించినట్లు చల్లా కృష్ణ తెలిపారు. భవిష్యత్తులో నూ పొంగులేటి శీనన్న ఆశీస్సులతో 59వ డివిజన్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపటనున్నట్లు కృష్ణ పేర్కొన్నారు.

## డీసీసీబీ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఖమ్మంలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో ఘనంగా జరిగాయి. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం, ఖమ్మం నందు ఉమ్మడి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరావు జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో వెంకట ఆదిత్య, ఉన్నతాధికారులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు జాతీయ జెండా ను పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు ఆవిష్కరించారు ఈసందర్భంగా పార్టీ కో కన్వీనర్ ఎండి జానిపాషా గణతంత్ర వేడుకలను ఉద్దేశించి మాట్లాడుతూ "భారత దేశ స్వాతంత్ర్యం అనంతరం స్వావలంబన కొరకు దేశానికి ఒక స్వచ్ఛ మైన స్వేచ్ఛతో కూడిన పరిపాలన అనగా ప్రజలచేత ప్రజలకొరకు ప్రజలే పరిపాలించుకొనే వ్యవస్థను ఏర్పర్చుకునుట కు రచించుకున్న రాజ్యాంగాన్ని అమలు చేసుకున్న ఈరోజును గణతంత్ర దినోత్సవ జరుపుకోవడంచాలా ఆనందకరం అని అన్నారు. ఈకార్యక్రమంలోమాజీ ఎంపీపీ రేసు లక్ష్మి డైరెక్టర్ బొల్లి వెంకట్రావు. కాలువ పూర్ణయ్య. మాజీ సర్పంచ్ భూక్య చందు.పార్టీ నాయకులు వాగే వెంకటేశ్వరావు.దామెర్ల శ్రీనివాసరావు. దన్నిన అప్పారావు.బిలపాటి లక్ష్మణ్ రావు.బాణోత్ నగేష్.వాగే కృష్ణ.తంతరపల్లి వెంకటేశ్వర్లు.కుమ్మరికుంట సూర్య, జెట్టి.వినీత్ తదితరులు పాల్గొన్నారు

# శ్రామిక కులాల వెలుగు దివిటీ... భారత రాజ్యాంగం..

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

76వ రిపబ్లిక్ డే దినోత్సవాన్ని పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో పి ఆర్ దేవి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ముందుగా షేక్ మస్తాన్ పతాక ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పొదకండి రాంబాబు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే భారత రాజ్యాంగాన్ని రాశారని అతను మెదడంతా కరగబోసి. ఎన్ని శక్తులు అడ్డ వచ్చినా కుబేరున్ని అదుక్క తినేవాడిని ఓటు అనే ఆయుధం ద్వారా సమాన చేయడమే కాక గుడిమెట్ల మీద అడుక్కునే వాడిని కూడా ఈ దేశ ప్రధానిగా చేసే అవకాశం కల్పించడం అది అంబేద్కర్కే సాధ్యమైనది.. ఈ ప్రపంచమే గర్వించదగ్గ



భారత రాజ్యాంగాన్ని ఈ దేశ ప్రజలకు అందించాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్. అంతటి విలువైన భారత రాజ్యాంగాన్ని నేడు దోపిడీ కులాల చేతిలో నలిగిపోతున్నది. ఈ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ దేశ ప్రజలపై ఉంది అని అన్నారు. ముదిరాజ్ రాష్ట్ర నాయకులు లింగన్న బోయిన లక్ష్మణ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాయకపోతే శూద్ర అతిసూద్రకులాలు ఎంతో అవమానాన్ని భరించేయని. బురదలో గొర్రె పందుల కంటే హీనంగా బతకాల్సి ఉండేది. అని ఆవేదనకు గురయ్యారు. అందుకే దళిత బహుజన జాతులకు ఆరాధ్య దేవుడు అంబేద్కర్ అని కొనియాడారు. వడ్డెర కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు పల్లెపు సోమరాజు మాట్లాడుతూ క్షుద్ర కులంలో పుట్టినటువంటి కమ్మరెడ్డు బ్రాహ్మణుల నుంచి రాజ్యాన్ని కైవసం చేసుకున్నారు అంటే అది అంబేద్కర్ పెట్టిన భిక్షయాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ జిల్లా నాయకులు వీరబాబు, సత్యవతి, మనీ టూల్స్ ప్రొప్రైటర్, లక్ష్మి, రాందాసు, కార్మిక సంఘాల నాయకులు తదిరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న దుమ్ముగూడెం తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించినందుకు గాను దుమ్ముగూడెం తాసిల్దార్ ఎం అశోక్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఆదివారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. దుమ్ముగూడెం మండలానికి తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన తొలి నాటి నుండే తనదైన శైలిలోసమస్యలపై స్పందించారు. మండల కార్యాలయానికి వచ్చే ప్రజలకు సౌకర్యంగా కూర్చోవడానికి బల్లాలు మంచినీటి సౌకర్యం ఆఫీస్ సుందరీకరణతో పాటు అనేక సౌకర్యాలు కల్పించారు. అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భద్రాచలం పర్ణశాల ప్రధాన రహదారికి సైతం మరమ్మతులు చేయించారు. గోదావరి వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ వారిని పునరావస కేంద్రాలకు తరలించడంలో కీలక పాత్ర పోషించారు. మండలంలోని ప్రధాన సమస్యలపై



దృష్టి సారిస్తూ వాటికి పరిష్కార దిశగా అడుగులు వేస్తూ తాసిల్దార్ ఆఫీస్ కి వచ్చే ప్రజల సంవత్సరాల తరబడి పరిష్కారం కానీ సమస్యలకు పరిష్కరిస్తూ ప్రజల మనసులు గెలుచుకున్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో స్వయంగా పాల్గొన్న ఆయన ఆదివాసి సంఘాల విజ్ఞప్తి మేరకు కొమరం భీం విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించి విగ్రహం ఏర్పాటుకు తోడ్పడు అందించారు. ఇలా ఇందు గలదు అందు లేదని మండలానికి సంబంధించి తాను పరిష్కరించగలిగిన ఏ సమస్యనైనా తన మీద వేసుకొని వాటి పరిష్కారానికి కృషి చేశారు. క్రీడాకారులను యువకులను ప్రోత్సహిస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆయన విశిష్ట సేవలు గుర్తించిన భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా కొత్తగూడెంలో తాసిల్దార్ అశోక్ కుమార్ కి ప్రశంసా పత్రం అందజేసి సత్కరించారు. ఉత్తమ సేవలు అందించి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ కి తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తోటి ఉద్యోగులు అభినందలు తెలియజేశారు. ఆయన సేవలను కొనియాడుతూ టీపీసీసీ మీడియా %c% కమ్యూనికేషన్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవ ఆయనకు తన అభినందనలు. తెలియజేశారు.